# GLOBAL TELUGU CHRISTIAN MINISTRIES

Founder & President



Apo. Rev. Dr. Livingston Gadde

# NEWS LETTER

Co - Founders



Dr. David Chigurupati



Rev. Dr. Joseph Paturi
Vice - President

For Private Circulation only

January - February 2020





రెవ. ప్రియనాథ్ రూఫస్
ఎక్సేక్యుటివ్ డిరెక్టర్, జీటీసీయెం


**డియర్ జీటీసీయెమ్మర్స్,**

మన ప్రభువైన యేసుక్రీస్తు నామంలో మీకు నూతన సంవత్సర శుభాలు.

ఈ నూతన సంవత్సరం అందరికీ దీవెనకరంగా వుందని భావిస్తూ, వుండాలని ఆశిస్తూ ప్రభువును ప్రార్థిస్తోన్నా.

రకరకాల సిద్ధాంతాలతో ఆత్మీయ, కనీసం నైతికవిలువల్లేని సంఘాల స్థాపన జరుగుతోన్న ఈ కాలంలో, సంఘమంటే అవగాహనలేని సంఘస్థాపకులు విస్తరిస్తోన్న మన యుగంలో, నకిలీ క్రైస్తవ్యానికి గిరాకీ పెరుగుతోన్న మన దినాల్లో 'అసలీ పరిస్థితికి కారణమేమిట'ని క్రైస్తవ సంఘం ఆలోచించడం ఆవశ్యం.

**1.** వాక్యవిరుద్ధమైన సంఘాలకు వెళ్ళేదెవరు? వేరే సంఘాలనుండి వలసపోయేవారే కదా. ఇలా తమ సంఘాలను విడిచి వాక్యానుసారంగా స్థాపించబడని సంఘాలకు ఆకర్షితులుకావడానికి కారణమేమిటి?

**a.** వారుచేస్తున్నది తప్పని వారికి తెలియకపోవడమే ప్రధాన కారణమని నా అభిప్రాయం. మన సంఘాల్లో బేసిక్ బైబిల్ సిద్ధాంతాలు మనం బోధించడం లేదు. కారణం? చాలామంది పాస్టర్లకు బహుషా బేసిక్ బైబిల్ సిద్ధాంతాలు బోధించడం విశ్వాసి ఆత్మీయజీవితానికి బలమైన పునాది అని తోచకపోవడమేనేమో! ఒకవేళ ఇదే కారణమైతే తప్పు వలసపోయేవారిలో కాదు, బేసిక్ బైబిల్ సిద్ధాంతాలు సంఘంలో బోధించని పాస్టర్లమైన మనదేనని ఒప్పుకోవాలి.

**b.** డినామినేషన్ సిద్ధాంతాలకు ప్రాముఖ్యతనిచ్చేవారు ప్రాధమిక బైబిల్ సిద్ధాంతాల విశిష్ఠతను గ్రహించలేరు. డినామినేషన్ సిద్ధాంతాలకు అధిక గౌరవాన్నిచ్చేవారు క్రీస్తు దేహమైన సార్వత్రిక సంఘ సంఘీభావాన్ని సంపూర్తిగా సాధించలేరు. సంపూర్ణ సౌభ్రాతృత్వం, సహవాసం, పరిపక్వమైన ఐక్యత వీరివలన క్రీస్తు సాధించలేడు. సార్వత్రిక సంఘమనే క్రీస్తు దేహం చీలికలతో, పేచ్ వర్క్‌తో అనారోగ్యంగానూ, ఆత్మీయ దుస్థితిలో అందవికారంగానూ చూపెట్టబడుతుంది.

దశాబ్దాలూ, శతాబ్దాలూ గడిచే కొద్దీ జ్ఞానం పెరుగుతుంది. అలానే వాక్యావగాహనకూడా! వందల యేళ్ళ క్రితం సిద్ధపరచిన సిద్ధాంతాలకంటే ఇప్పటి జ్ఞానం అనేకరెట్లు ఇనుమడించింది. అంచేత మన సంఘ సిద్ధాంతాల్లో కొన్ని మార్పులవసరమేమోనని ఆలోచించాలి. ఈ వాస్తవాన్ని గ్రహించడంవలన సార్వత్రిక సంఘమనే క్రీస్తు దేహానికి ఆరోగ్యం చేకూరుతుంది.

అంచేతనే మౌలిక బైబిల్ సిద్ధాంతాలను ఎరుగనివారు సులువుగా దారితప్పుతోన్నారు. వాక్యవిరుద్ధమైన సంఘాల పైపైమెరుగులకు ఆకర్షితులౌతోన్నారు. మన కట్లు మనం త్రెంపుకోగలిగితే అందరి కట్లూ త్రెంపగలం. ఐక్యతా భావం పెంపొందించగలం. సంఘారోగ్యానికి దోహదపడగలం.

**c.** వాక్యవిరుద్ధమైన సంఘ స్థాపనలు స్వార్ధంలోనుండి పుట్టుకొస్తాయి. అవివేకులీవాస్తవాన్ని గ్రహించలేక వారి పంచను జేరి క్రీస్తు దేహ విద్రోహులుగా రూపాంతరం చెందుతారు.

ఈ అనారోగ్య పరిస్థితినుండి బయటపడాలంటే వ్యక్తిగత స్వార్ధం, డినామినేషనల్ స్వార్ధమనే కట్లను త్రెంచుకొని సంఘం బయటకు రావాలి. వసుదైక క్రీస్తు శరీరమనే భావంలో ఐక్యీకరణం చెందాలి. అంటే సంఘాలనూ, సంఘ సిద్ధాంతాలనూ విడిచిపెట్టమని కాదు! మన సంఘ సిద్ధాంతాలు పరిపక్వమైన అవగాహనను కలుగజేయడానికీ, నాణ్యమైన క్రమ శిక్షణను నేర్పడానికీ ఉద్దేశించబడినవి. పోతే ఇవి బైబిలంత ప్రాముఖ్యం కావనే ధోరణి మనలో ఉత్పాదకమవ్వాలి. పెరుగుతోన్న అవగాహనను బట్టి చేయవలసిన మార్పులు చేయడానికి ఉద్యమించాలి. గ్రహించగలిగిన వారు ప్రార్ధిస్తే ఫలితం ఎంతో దూరంలో లేదని అర్ధమౌతుంది. ఈ వాస్తవాన్ని ఆలోచించగలరు!

**2.** మన సంఘాలు పాపుల్ని సంఘ సభ్యులుగా సిద్ధపరుస్తోన్నాయా? లేక పరిశుద్ధులుగా మారుస్తోన్నాయా? మందిరంలోనికి నడిపిస్తోన్నాయా లేక మోక్షానికి సిద్ధపరుస్తోన్నాయా? క్వాంటిటీ కొరకు తహతహలాడుతోన్న సంఘాలు క్వాలిటీకావాలని ఎంతవరకు తపిస్తున్నాయి? మన బాధ్యత ప్రజల్ని మందిరంలోనికి లాక్కుపోవడమా లేక పరలోకానికి తీసుకుపోవడమా? ఈ విషయాలు మనం ఆలోచించగలిగితే దైవసేవకులుగా సంఘం యెడల, మన మంద యెడల మన కర్తవ్యం మనకు తెలుస్తుందేమో! సెలవ్.

–రూఫస్

# కాపరి లక్షణాలు

(గత సంచిక తరువాయి)

రెండోదిగా – సమస్త మానవకోటి ఆయన బిడ్డలే. కొందరికిది తెలుసు, కొందరికి తెలియదు. అంచేత తండ్రి తన యింటిని సరిదిద్దుకోవాల్సిన బాధ్యత వుంది గదా?

పైపెచ్చు బైబిల్ విమర్శను విమర్శిస్తోంది. సంఖ్యాకాండము 20:10లో మోషే ప్రజలను "ద్రోహులారా" అన్నందుకు దేవునికి ఆగ్రహం కలిగింది. ప్రజలు తప్పు చేసారు కదా. అయినా దేవునికి మోషే మీద కోపం రావడమేమిటి? అదే దేవుని ప్రేమ నీతి. దేవుడు సహించుకొంటూ మారు మనస్సు పొందడానికి అవకాశమిస్తోన్నాడు. ఈ వాస్తవాన్ని గ్రహించాలి. పర్యవసానంగా మోషే వాగ్దాన భూమిలో ప్రవేశించలేకపోయాడు. కీర్తన 106:33లో దీన్ని ప్రభువు ధృవీకరిస్తోన్నాడు. "ఎట్లనగా వారు అతని ఆత్మమీద తిరుగుబాటు చేయగా అతడు తన పెదవులతో కాని మాట పలికెను." యేసు ప్రభువు దీన్ని గుర్తుచేసుకొంటూ కాబోలు – "నేను మీతో చెప్పునదేమనగా – తన సహోదరుని మీద కోపపడు ప్రతివాడు విమర్శకు లోనగును, తన సహోదరుని చూచి వ్యర్థుడా అని చెప్పువాడు మహాసభకు లోనగును; ద్రోహీ అని చెప్పువాడు నరకాగ్నికి లోనగును" (మత్తయి 5:22) అన్నాడు.

మన సంఘాల్లోనున్న వారిని తప్పు మరెవరినీ కరెక్ట్ చేయకూడదని నేను చెప్పడంలేదు. మొదటిగా – తప్పుడు బోధలు, తప్పుడు విధానాలు బహిరంగంగానూ, సిగ్గువిడిచి పాటించేవారు బరితెగించినవారు. మనస్సాక్షిని చంపుకొన్నవారు. చెప్పేది వాక్యమేగాని అది కేవలము భుక్తికొరకు మాత్రమే. ఇది ముమ్మాటికీ సాతాను క్రియే. వీరు తెగించినవారు గనుక విషబీజాన్ని విత్తుతారు. ప్రజలు వీరిని నమ్మినంతగా నీతిని, నీతిగా బోధించేవారిని నమ్మరు. వీరి విషప్రచారాన్ని బట్టి సమాజం మరి ఎక్కువగా మోసగించబడుతుంది. తిమోతికి రాసిన రెండో పత్రిక 3:13 ఇలా బోధిస్తుంది, "అయితే దుర్జనులును వంచకులును ఇతరులను మోసపరచుచు తామును మోసపోవుచు అంతకంతకు చెడిపోవుదురు." ఈలాంటి వారిని వెంబడించేవారిలో మెజారిటీ పరిపూర్ణమైన రక్షణలేనందువలన భ్రమలో బ్రతుకుతోన్నవారే. ఇది మూర్ఖమైన మనస్తత్వం. ఇట్టివారిని కన్విన్స్ చేయడం ఎవరివల్లకాదు. పరిశుద్ధాత్ముడే కన్విక్ట్ చేయాలి. అందుకు ప్రేమతో కూడిన ప్రార్థనే ప్రాముఖ్యం. మహా జ్ఞానియైన సొలొమోను సూక్తి తప్పక గుర్తుచేసుకోవాలి. సామెతలు 9:7 –8 "అపహాసకులకు బుద్ధిచెప్పువాడు తనకేనిందతెచ్చుకొనును. భక్తిహీనులను గద్దించు వానికి అవమానమే కలుగును. అపహాసకుని గద్దింపకుము గద్దించినయెడల వాడు నిన్ను ద్వేషించును." ద్వేషించినవాడికి నీ మాటలు ఎలా అర్థమౌతాయి? రెండవదిగా ప్రేమ కలిగిన వాడు పరుషపదజాలాన్ని ఉపయోగించడు. సాత్వీకముతో, సహనముతో ఎదుటివాడు కోపగించుకొని తన మాట వినని పరిస్థితి తెచ్చుకోకుండా ఒంటరిగానున్నప్పుడు కరెక్ట్ చేయడానికి ప్రయత్నిస్తాడు. ఆ విధంగా మాత్రమే తప్పుచేస్తోన్న నా సహోదరుని నేను సంపాదించుకోగలుగుతాను. దీన్నే కామన్ సెన్స్ అంటారు. ఎట్టి పరిస్థితుల్లోనూ కామన్ సెన్స్ కొల్పోకూడదు. దీన్ని సెన్సిబిలిటీ అని కూడా అంటారు. ఈ కామన్ సెన్స్ తప్పు చేసే మన సహోదరుని నిమిత్తం ఆసక్తితో ప్రార్థించి దారిలోనికి తీసుకురావడానికి ప్రయత్నించే విధంగా మనల్ని ప్రోత్సహిస్తుంది. దూషించే విధానం కంటే రహస్యంలో చేసిన ప్రార్థనా పరిచర్యకు గొప్ప ఫలాలుంటాయి. ఇది అనుభవమ్మీద మాత్రమే అర్థమౌతుంది.

జ్ఞానము నిన్ను నీ జ్ఞానము మీదే ఆధారపడేలా చేస్తుంది. దేవుని మీద కాదు. నీవు చెప్పిందే నీకు వేదంగా అనిపిస్తుంది. దేవుని మీద ఆధారపడే పరిస్థితిని కల్పించదు. హైందవ్యంలో మూడు రకాల భక్తి వుంటుంది. 1. పాపులర్ హిందూయిజం, 2. ఇంటలెక్చ్యువల్ హిందూయిజం, 3. మిస్టిక్ హిందూయిజం. మొదటికోవకు చెందిన వారు ఉదయాన్నే దేవుడి పటానికీ, దారిలో కనబడిన గుడిలోని విగ్రహానికీ దణ్ణం పెట్టుకొని భక్తిని పాటిస్తారు. రెండోవర్గం గుడిమీద జ్ఞానం మీద ఆధారపడతారు. నీ మైండ్ స్టేటస్ ఐదు స్టేజస్‌లో పనిచేస్తోంది. అన్ కాన్షియస్ స్టేజ్, సబ్ కాన్షియస్ స్టేజ్, కాన్షియస్ స్టేజ్, సుప్రాకాన్షియస్ స్టేజ్ మరియు అల్ట్రా–సుప్రాకాన్షియస్ స్టేజ్. ఇందులో ఏ కోవకూ మనం చెందినవారంగా ఉండకూడదు.

మరి ముఖ్యంగా రెండో కోవకు చెందిన వారంగా అస్సలుండకూడదు. జ్ఞానముప్పొంగచేయును. జ్ఞాన ప్రదర్శనకు ప్రజలు చప్పట్లుకొడతారు. కానీ ప్రభువు చప్పట్లుకొడుతున్నాడా అనే స్పృహకావాలి. నీవు పాప్యులర్ కావడానికి జ్ఞాన ప్రదర్శన పనికివస్తుంది. ఇన్విటేషన్స్ కోకొల్లలుగా వస్తాయ్. ఇది చాలమట్టుకు వాపేగాని బలం అనుకోకు. ప్రజలు "దురద చెవులు గలవార"నే వాస్తవాన్ని గుర్తుచేసుకొంటే కట్టలు కట్టలుగా వస్తున్న ఇన్విటేషన్స్ దేవుడు పంపుతోన్నాడో, ప్రజల్నీ, నిన్నూ కూడా భ్రమ పరచడానికి శత్రువు పంపుతోన్నాడో నీకే అర్థమైతుంది!

1. యేసు ప్రభువుతో మూడున్నర సంవత్సరాలు శిష్యరికం చేసినా యూదాలో మార్పురాలేదు.
2. యూదా దొంగ అని తెలిసి కూడా ప్రభువు అతనికి మారు మనస్సు పొందడానికి అవకాశమిచ్చాడే తప్ప అతన్ని దూషించలేదు, పదిమందిలో పెట్టి పరువుతీసే ప్రయత్నం చేయలేదు. దీని వలన పబ్లిక్‌లో లాభం కంటే నష్టమే ఎక్కువ కలుగుతుందని సర్వ జ్ఞానియైన ప్రభువుకు తెలుసు. అలానే, వ్యభిచారంలో పట్టబడిన స్త్రీమీద ప్రభువుకు జాలి, ప్రేమకలగబట్టి ఆమెను శిక్షించలేదు. ప్రేమ చూపించాడు. ఆమెలో ప్రభువాశించిన, సభ్యసమాజ మాశించిన మార్పు కలిగింది. దేవునికి స్తోత్రం!

**NOTE:** అయినా ఆత్మలను సంపాదించడానికీ, ఆత్మీయ అనుభవాలు సంపాదించడానికీ విలువైన మన సమయాన్ని అంకితం చేసుకోవడం ప్రాముఖ్యం. గవర్నమెంట్ జీవోలను అవినీతిపరులైన ఉద్యోగస్థులు స్వలాభాన్ని కాంక్షించి వక్రీకరిస్తూ వుంటారు. ఇది పాదిరికితగనిది. అందుచేతనే మనుష్య జ్ఞానము దేవుని దృష్టికి వెర్రితనమని బైబిల్ చెబుతోంది. సొలొమోనులా దేవుడిచ్చిన జ్ఞానాన్ని వ్యర్థపరచకూడదు. విమర్శించే విశ్వాసీ / సేవకుడా, నీ ఐదు వ్రేళ్ళలోనూ నాలుగు నీవైపే పోయింటైవున్నాయ్. గుర్తుంచుకో!

ఆత్మీయ అనుభవాలు కోరుకొనేవాడు విమర్శలకుపోడు. ఇతరుల తప్పులగూర్చి ఆలోచించడు. ఎంచేతనంటే త్రవ్వుకొనే కొలదీ తన తప్పులే లెక్కకు మించికనబడతాయి. కుమిలిపోతాడు. దీనుడైపోతాడు. ప్రభువు దగ్గర ఖిన్నుడైపోయి ఖేదిస్తాడు. దినదినమూ పశ్చాత్తాపంతో నలిగిపోతాడు. తత్ఫలితంగా ఆత్మీయ అనుభవాల పల్లకిలో ఊరేగుతాడు. ఇది నేను నేర్చుకొన్న అద్భుత దైవజ్ఞానం! దేవునికి స్తోత్రాలు.





**విశాఖపట్నం:** నవంబర్ 18, 2019న విశాఖపట్నం సిటీలో తాడిచెట్లపాలెంలో ఉన్న రేమా బ్లెస్సింగ్ చర్చ్ నందు జీటీసీయెం ఫ్యామిలీ ఫెలోషిప్ ప్రత్యేక కార్యక్రమము ఏర్పాటు చేయడం జరిగింది. 40 మందికి ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో జీటీసీయెం ఫౌండర్ మరియు ప్రెసిడెంట్ అపో. డా. లివింగ్‌స్టన్ గద్దె గారు, జీటీసీయెం ఎక్సెక్యుటివ్ డిరెక్టర్ రెవ. ప్రియనాథ్ రూఫస్ గారు మరియు ఆంధ్రా యూనివర్శిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ మరియు జీటీసీయెం బోర్డ్ మెంబర్ అయిన ప్రొ. వి. అబ్రహాం గారు జీటీసీయెం పరిచర్యలను గురించి వివరిస్తూ, వాక్యపరిచర్య చేసారు. ఇందుకు సహాయ సహకారాలను అందించిన రేమా బ్లెస్సింగ్ చర్చ్ ఫౌండర్ రెవ. రాబర్ట్ జేమ్స్ గారికి మరియు సంఘ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు.



**కర్నూలు జిల్లా:** నవంబర్ 25, 2019న ఏపీలోని కర్నూలు సిటీలో ఆధునిక అభ్యాస దైవజ్ఞాన కళాశాల (SALT) ఆధ్వర్యంలో ఒక రోజు జీటీసీయెం సంఘ కాపరుల, నాయకుల సదస్సు ఘనంగా జరిగింది. కర్నూలులో ముఖ్యమైన 60 మంది పాస్టర్లకు, నాయకులకు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో జీటీసీయెం ఫౌండర్ మరియు ప్రెసిడెంట్ అపో. డా. లివింగ్‌స్టన్ గద్దె గారు, జీటీసీయెం డైరెక్టర్ – అడ్వాన్స్‌మెంట్ బ్రదర్ రాజశేఖర్ అద్దంకి ఆరోగ్యవంతమైన సంఘం అనే అంశంపై బోధించారు. సహాయ సహకారాలు అందించిన రెవ. విక్టర్ ఇమ్మానుయేలు గారికి SALT బైబిల్ కాలేజ్ యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు.





**ఎస్.ఆర్.నగర్, హైదరాబాద్:** నవంబర్ 27, 2019న కల్వరి క్రైస్ట్ చర్చ్ ఆధ్వర్యంలో జీటీసీయెం ఒక రోజు జీటీసీయెం పాస్టర్స్ అండ్ లీడర్స్ సెమినార్ విజయవంతంగా దేవుని కృపను బట్టి జరిగింది. 85 మందికి పైగా హాజరయ్యారు. జీటీసీయెం ఫౌండర్ మరియు ప్రెసిడెంట్ అపో.డా. లివింగ్‌స్టన్ గద్దె గారు, గుంటూరు ఎ.సి. కాలేజ్ రిటైర్డ్ ప్రిన్సిపాల్ మరియు జీటీసీయెం బోర్డ్ మెంబర్ అయిన డా. ఆంద్రూ పాలపర్తి గారు మరియు జీటీసీయెం డైరెక్టర్ – అడ్వాన్స్‌మెంట్ బ్రదర్ రాజశేఖర్ అద్దంకి ఆరోగ్యవంతమైన సంఘం అనే అంశంపై బోధించారు. సహాయ సహకారాలు అందించిన కల్వరి క్రైస్ట్ చర్చ్ వ్యవస్థాపకులు రెవ. డా. పి.జె. డగ్లస్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు.

గమనిక

అందరికీ గమనిక గమనిక గమనిక గమనిక గమనిక గమనిక గమనిక గమనిక గమనిక గమనిక గమనిక అందరికీ

జీటీసీయెం శ్రేయోభిలాషులకూ, పాఠకులకూ, ప్రార్థనా యోధులకూ,

డియర్ ఫ్రెండ్స్,

మీరు జీటీసీయెంతో కనెక్ట్ అయినప్పట్నుంచీ జీటీసీయెం న్యూస్ లెటర్ మీకు పంపుతూన్నాం. జీటీసీయెం కార్యక్రమాలకు మీకు ఆహ్వానం పలుకుతూవున్నాం. మీరు పాజిటివ్‌గా స్పందిస్తోన్నారు. మీకు థేంక్స్. అయితే ఇప్పట్నుండి మిమ్మల్ని జీటీసీయెం మెంబర్స్‌గా గుర్తించి జీటీసీయెం న్యూస్ లెటర్ ద్వారా, ఆయా కార్యక్రమాల ద్వారా మిమ్మల్ని మరింత ప్రోత్సహించాలని ఆశిస్తోన్నాం. అంతేకాక జీటీసీయెం న్యూస్ లెటర్ ప్రింట్ చేయడానికీ, పోస్ట్‌లో మీకు పంపడానికీ ఖర్చులుకూడా మేమే భరిస్తోన్నాం. ఇప్పట్నుంచీ జీటీసీయెం యియర్లీ మెంబర్‌షిప్ ఏర్పాటుచేసి మీకు సహకరించాలనీ, మిమ్మల్ని జీటీసీయెం కార్యక్రమాలకు ప్రోత్సహించాలనీ, మీ ప్రార్థనా సహకారాన్ని సంపాదించుకోవాలనీ, బాధ్యతకలిగిన సభ్యులుగా మిమ్మల్ని గుర్తించాలనీ ప్రయత్నిస్తోన్నాం. అందుచేత ఇప్పట్నుండీ మీరందరూ, అనగా ఇండియాలోనున్న వారందరూ సంవత్సరానికి రూ. 200, విదేశాల్లోనున్నవారు సంవత్సరానికి 5 (ఐదు) అమెరికన్ డాలర్స్ చెల్లించి మెంబర్‌షిప్ పొందవలసిందిగా ఆహ్వానిస్తోన్నాం.

ఈ విధంగా మీరుకూడా జీటీసీయెం ఫేమిలీ మెంబర్స్‌గా గుర్తింపబడతారు. చేతిలోచేయివేసి మనందరం జీటీసీయెం కుటుంబంగా ఎదుగుదాం. మన దర్శనాన్ని ప్రపంచ నలుదిశలూ మోసుకుపోదాం.

**మెంబర్‌షిప్ చెల్లించడానికి మా అకౌంట్ వివరాలు:**

పేరు: GLOBAL TELUGU CHRISTIAN MINISTRIES, బ్యాంక్ పేరు: Oriental Bank of Commerce, M.G.Road, Vijayawada

బ్యాంక్ అకౌంట్ నెం: 10812010053080, IFS Code: ORBC0101083, గూగుల్ పే నంబర్స్: 98660 83001, 99087 87745

**డబ్ల్యూటీసీయెస్ – సౌత్ఆఫ్రికా సోవినిర్‌కు రచనలు**

- ❖ 2020 మే లో జరగనైయున్న డబ్ల్యూటీసీయెస్ – సౌత్ఆఫ్రికా సందర్భంగా విడుదల చేయబోయే సోవినిర్‌లో ప్రచురణార్థం మీ విలువైన రచనలు కోరబడుతోన్నాయ్.
- ❖ రచనలు పూర్తిగా క్రొత్తవైయుండాలి. పూర్వ ప్రచురణలనుండి తీసినవి కాకూడదు.
- ❖ వ్యాసాలు A4 సైజులో 5 పేజీలకు మించకూడదు. ❖ తెలుగులో ఎక్కువ రచనలు కోరబడుతోన్నాయ్.

**రచనలు మార్చ్ 15 లోగా జీటీసీయెమ్ ఆఫీస్‌కు చేరాలి**

**★ సోవినిర్‌లో ఎడ్వర్టైజ్‌మెంట్ కొరకు ఈ నంబర్‌ను సంప్రతించండి: +91 98660 83001**

# గ్లోబల్ తెలుగు క్రిస్టియన్ మినిస్ట్రీస్

# వర్ల్డ్ తెలుగు క్రిస్టియన్ సమిట్

## జోహన్నస్‌బర్గ్ (సౌత్ ఆఫ్రికా) 2020



**తేదీలు:**

**30 ఏప్రిల్ - 3 మే 2020 - కాన్ఫరెన్స్**

**4 - 5 మే 2020 - సిటీ టూర్**



| | | | |
|---|---|---|---|
| **వివరములకు :** | రెవ. ప్రియనాథ్ రూఫస్, ఎక్సెక్యుటివ్ డిరెక్టర్ | : | ✆ 098489 78222 |
| | బ్రదర్ బెంజమిన్ శామ్యూల్, డిరెక్టర్ – ఆపరేషన్స్ | : | ✆ 098660 83001 |
| **సౌత్ ఆఫ్రికా :** | బ్రదర్ రంజిత్ గార్లపాటి | : | ranjith.garlapati@gmail.com |
| | బ్రదర్ కిషోర్ కుమార్ పెనుమల | : | kkpenumala@gmail.com |
| **ఓవర్‌సీస్ :** | రెవ. డా. జోసఫ్ పాతూరి (యు.ఎస్.ఏ.) | : | joseph.paturi@gmail.com |
| | డా॥ డేవిడ్ చిగురుపాటి (యు.ఎస్.ఏ.) | : | dchigurupati@gmail.com |
| | బ్రదర్ జాన్ స్టీఫెన్ సామ్రాజ్ (యు.ఎస్.ఏ.) | : | pcintl@aol.com |
| | రెవ. సలోమి సుకేష్ (యు.కె.) | : | salomi_sukesh@yahoo.co.uk |
| | అపో. లివింగ్‌స్టన్ గద్దె (గల్ఫ్) | : | apo_dr_livingstongadde@hotmail.com |
| | రెవ. జయరాజ్ (మస్కట్) | : | vidyajayaraj8@gmail.com |
| | బ్రదర్ ఎడ్వర్డ్ ఆలూరి (ఆస్ట్రేలియా) | : | edwardalury@hotmail.com |
| | బ్రదర్ చార్ల్స్ నల్లిమెల్లి (ఆస్ట్రేలియా) | : | cnallimelli@gmail.com |
| | బ్రదర్ పీటర్ రావెల (న్యూజీలాండ్) | : | peterpaulravela@gmail.com |

వచ్చే నెలలో మరోమారు కలసికొనే వరకు ఒకరినిమిత్తం ఒకరం ప్రార్థించుకొందాం.

దేవుని కృప మీకు తోడైయుండి ఆశీర్వదించును గాక.

**ప్రియనాథ్ రూఫస్,** ఎక్సెక్యుటివ్ డిరెక్టర్

ఫోన్ : 094949 08413, 098489 78222 ఈ మెయిల్ : rufus1410@gmail.com

జి.టి.సి.ఎం.అడ్రస్: సుధా లివింగ్‌స్టన్ ఛారిటబుల్ ట్రస్ట్ బిల్డింగ్, ఎం.బి.టి.యస్. గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజ్ దగ్గర, తురకపాలెం రోడ్, నల్లపాడు, గుంటూరు – 522 005

డిరెక్టర్ – ఆపరేషన్స్ : 098660 83001, ఆఫీస్ అసిస్టెంట్: 099087 87745. Website: www.gtcm.org

GTCM Telugus gtcmtelugus in/gtcmtelugus GTelugus GTCM Telugus